క్లుప్తంగా

ఎమ్మెల్యే చెవిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రామచంద్రారెడ్డి

చంద్రగిరి(తిరుచానూరు): చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం ఆయన నివాసం వద్ద తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ రెడ్డి, ముండ్లపూడి సర్పంచ్ సురేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి.యోగానంద రెడ్డి, తనపల్లి సర్పంచ్ సునీత సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

భాకరాపేట: మండలంలోని 13 పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో దేవేంద్ర బాబు కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పనికి పని పేరుతో బోర్డులు సత్వరం ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.

టౌన్ బ్యాంక్‌లో వేలం పాట



వేలం పాట నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

తిరుపతి కల్చరల్: తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో బుధవారం మొండి బకాయిలకు సంబంధించి ఇంటి అడుమానం అప్పులు సుదీర్ఘ కాలం తర్వాత సెక్యూరైటేషన్ యాక్ట్-2002 ప్రకారం వేలం పాట నిర్వహించారు. కనివినీ ఎరుగని రీతిలో అనేక మంది బిడ్డర్స్ వేలం పాటలో పాల్గొన్నారు. బ్యాంక్ ఊహించని దాని కంటే మొండి బకాయిలను రాబట్టారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శివకుమార్‌రెడ్డి, ఆధీకృత అధికారి, చీఫ్ మేనేజర్ వి.వెంకటేషన్, మేనేజర్ పి.వినోద్‌బాబు, మున్ని ప్రభాకర్‌రెడ్డి, మేనేజర్ చీఫ్ అకౌంటెంట్ మిట్టపల్లి చంద్రబాబు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ ఐక్య వేదిక సమావేశం



సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఐక్య వేదిక సభ్యులు

తిరుపతి కల్చరల్: అగ్నికుల క్షత్రియ వన్నె రెడ్ల ఉభయ తెలుగు రాష్ట్రాల ఐక్య వేదిక సభ్యుల బృందం గురువారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కార్యాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఐక్య వేదిక నేతలు పలు విషయాలపై చర్చించారు. డిసెంబర్ 3వ తేదీన తిరుపతిలో ఉభయ రాష్ట్రాల ఐక్య వేదిక సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సభ్యులు బర్రె ప్రసాద్, టీవీ రావు, రాంబాబు, శ్రీనివాస్, మీరా సాహెబ్, ఉమ, గణేష్ పాల్గొన్నారు.


స్విమ్స్‌కు ఐదు వీల్ చైర్స్



స్విమ్స్‌కు ఐదు వీల్ చైర్స్‌ను అందజేస్తున్న ఎస్‌బీఐ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: స్విమ్స్ హాస్పిటల్‌కు తిరుపతి ఎస్‌బీఐ బ్రాంచ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్.వరదరాజన్ గురువారం ఐదు వీల్ చైర్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ వీల్ చైర్స్‌ను స్విమ్స్ డైరెక్టర్ చాంబర్‌లో దాతలు అందించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకుడు డాక్టర్ ఆర్‌వీ కుమార్ మాట్లాడుతూ రూ.32,000 విలువ చేసే ఐదు వీల్ చైర్స్‌ను ఎస్‌బీఐ వారు విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు. ఎస్‌బీఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్.వరదరాజన్‌కు, ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్విమ్స్ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ ఎన్. అశోక్, మేనేజర్ ఏవో ఎం.ప్రవీణ్‌కుమార్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో సదస్సు ప్రారంభం



రిజిస్ట్రార్ రజనీని సన్మానిస్తున్న ప్రొఫెసర్లు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా యూనివర్సిటీలో గురువారం హాన్డ్స్ ఆన్ గ్రీన్ హౌస్ టెక్నాలజీ అండ్ బయోకంట్రోల్ మెజర్స్ అనే అంశంపై రెండు రోజులు సదస్సు ప్రారంభమైంది. పలువురు ప్రొఫెసర్లు ఈ అంశం ప్రాముఖ్యత, అవసరాలపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రజని, ప్రొఫెసర్ సుజాతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీ ధన్వంతరి హోమం

తిరుపతి కల్చరల్: సంస్కార్ ఫౌండేషన్, రామకృష్ణ మిషన్, పార్థ ఆయుర్వేదిక్ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరామకృష్ణ మఠంలో లక్ష్మీ ధన్వంతరి హోమం, లక్ష్మీపూజ, అభిషేకం నిర్వహిస్తున్నట్లు సంస్కార్ ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు చేపట్టే లక్ష్మీ ధన్వంతరి హోమం, లక్ష్మీపూజ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో ఫెర్టీ9



ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఆసుపత్రి అధినేతలు

తిరుపతి కల్చరల్: రేణిగుంట రోడ్డులోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి హాజరై ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామన్నారు. సీనియర్ కన్సల్టెంట్ అండ్ క్లినికల్ హెడ్ డాక్టర్ వై.స్వప్న, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సంతాన సౌలభ్యం కలిగించే దిశగా సరికొత్త సౌకర్యంతో ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించామన్నారు. ఐయుఐ, ఐవీఎఫ్, ఐసీఎస్ఐ, ఇజీజీ, స్పెర్మ్ డోనర్, సరోగసీ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎంహెచ్‌వో డాక్టర్ యు.శ్రీహరి, ఏపీవో జీఎస్ పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ టి.భారతి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ కె.సునీత, టీవోజీఎస్ అధ్యక్షుడు డాక్టర్ జి.పార్థసారధి, డాక్టర్ ప్రమీలాదేవి, డాక్టర్ ఉమాదేవి, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఎస్‌వీ.ప్రసాద్, డాక్టర్ కె.ఉషారాణి, ఫెర్టిలిటీ స్పెషలిస్టు డాక్టర్ సునీత సాదు పాల్గొన్నారు.

అభినందనల వెల్లువ

చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. పలువురు నేతలు, నియోజవర్గ వ్యాప్తంగా వచ్చిన ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. - తిరుపతి రూరల్





శుభాకాంక్షలు తెలుపుతున్న తుంటి లీలాయాదవ్, కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి









శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎం హోమ్స్ అధినేత వెంకట్రామ్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, రిత్యా బిల్డర్స్ అధినేత భానుకిరణ్‌రెడ్డి, ముచ్చెలి ధరణీకుమార్‌రెడ్డి, శుభాకాంక్షలు తెలుపుతున్న మంగళం నాయకులు నారాయణరెడ్డి, శివశంకర్‌రాజు, బత్తల గోపి

జనం మెచ్చిన నేతకు శుభాభినందనలు

- కోలాహలంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి పుట్టినరోజు వేడుకలు
- విరివిగా అన్నదానాలు, సేవా కార్యక్రమాలు



అక్కగార్లకాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో హ్యాపీ బర్త్‌డే సీబీఆర్ అంటూ పలకపై రాసి చూపుతున్న విద్యార్థులతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: జనహృదయ నేత, ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా అట్టహాసంగా జరిగాయి. టవర్‌క్లాక్ వద్ద వైఎస్‌ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ముదికుప్పం రూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ ‌డ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 50 కిలోల భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం 600 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డికి అభిమానులు ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు దేవారెడ్డి, పసల నాగరాజు, భోస్ చంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

ఎమ్మెల్యే చెవిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక అక్కగార్ల కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి ఆధ్వర్యంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పలకలను పంపిణీ చేశారు. సుమారు 100 మంది విద్యార్థులకు వాటిని పంపిణీ చేయడంతో విద్యార్థులు ఎమ్మెల్యే చెవిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలను పలకలపై రాసి తెలిపారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం: ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటరెడ్డి, బాబుయాదవ్, నడవలూరు సర్పంచి గణపతి రెడ్డి, రామిరెడ్డి, భాస్కర్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో...

పాకాల: ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా భాణసంచా పేల్చుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. 52 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, వల్లివేడు విక్రమ్‌రెడ్డి, రఘుపతి, లింగయ్య నాయుడు, మునీర్, కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రాద్‌రెడ్డి, పవన్‌కుమార్, శివప్రసాద్, నర్సారెడ్డి, ప్రకాష్, కళావతి, సునీత, గౌతమి, జగన్నాథం మధు, గోపి పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

తిరుపతి సిటీ: ఎస్వీయూలో గురువారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్వీయూ వైఎస్‌ఆఆర్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కన్జ్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్, అసోసియేట్ ప్రొఫెసర్ రెడ్డి భాస్కర్‌రెడ్డి, వైఎస్‌ఆర్ యూనివర్సిటీల ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం భారీ ఎత్తున బాణసంచా పేల్చి 30 కేజీల కేక్‌ను కట్ చేశారు. హాస్టల్ ఎస్ఎంఆర్ అసోసియేషన్ అధ్యక్షురాలు గౌతమి, నాయకులు ముని, నరేష్, గౌతమ్, పవన్, కలందర్, అజిత్ గణేష్, నిఖిల్, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12న శిల్పారామంలో ఆటలు, పాటల పోటీలు

తిరుపతి కల్చరల్: జోష్ ప్రాపర్టీస్, కోటి ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం శిల్పారామంలో ఆటలు, పాటలు, వివిధ రకాల పోటీల హంగామా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జోష్ ప్రాపర్టీస్ అధినేత ఈశ్వర్ ప్రకాష్ ఒక ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాకారులు, క్రీడాకారులు, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీల హంగమా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనదలిచిన యువతీ యువకులు శనివారంలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా నగరంలోని 45 మంది విద్యార్థులకు విద్యా ఉపకరణాలు బహూకరించనున్నట్లు తెలిపారు. వివరాలకు 97033 24305, 94413 94425ను సంప్రదించాలని తెలియజేశారు.

మాదిగల హక్కుల కోసం పోరాటం

భాకరాపేట: మాదిగల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గురుశంకర్‌మాదిగ అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లులో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు





ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, సిపాయి సుబ్రమణ్యం, కళ్యాణ్ చక్రవర్తి, సినీ నటుడు రాఘవ లారెన్స్

తిరుమల: తిరుమల శ్రీవారిని గురువారం శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజ్, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, సిపాయి సుబ్రమణ్యం, కల్యాణ్ చక్రవర్తి, సినీ నటుడు రాఘవ లారెన్స్ వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

ఘనంగా న్యాయసేవా దినోత్సవం





సదస్సులో ప్రసంగిస్తున్న జడ్జి కోటేశ్వరరావు, సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సరిత

తిరుపతి లీగల్: తిరుపతి మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలో పలు ప్రాంతాల్లో జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. నవంబర్ 9న జాతీయ న్యాయ సేవా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. గురువారం తిరుపతి సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పల్లపోలు కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మండల న్యాయ సేవ అధికార సంస్థ ప్యానల్ న్యాయవాది మనోజ్‌కుమార్, సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తిరుపతి బాలికల గృహంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో స్థానిక ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరిత ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు వజ్రాల చంద్రశేఖర్ తదితరులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు.

సమస్యల పరిష్కారం కోసం కృషి



మాట్లాడుతున్న డీఎల్‌డీఓ సుశీలాదేవి

పాకాల: ఎక్కడ సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడుతామని డీఎల్‌డీఓ సుశీలాదేవి తెలిపారు. గురువారం మండలంలోని చెన్నుగారిపల్లి సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీఓ మాట్లాడుతూ పంచాయతీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో నేరుగా రూ.6,77,24,371, పరోక్షంగా రూ.2,78,59,142 లబ్ధి చేకూరుతోందన్నారు. అభివృద్ధి పనులపై రూ.3,38,25,000 వెచ్చించారని పేర్కొన్నారు. వలంటీర్లు ప్రభుత్వం ఇంటింటికి అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రభుత్వం అందించిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తారని వివరించారు. సర్పంచ్ కళావతి, మాజీ జెడ్పీటీసీ నంగా, టి.పవన్‌కుమార్, ఎంపీడీఓ ప్రభాకర్, డీటీ పరదేశి, ఈఓపీఆర్డీ మాలతి, పంచాయతీ కార్యదర్శి రూప తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న



కార్మికులకు దుస్తులు, టపాసులు అందజేస్తున్న అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ

తిరుపతి మంగళం: కార్మికుల జీవితాల్లో కోటి వెలుగులు నింపుతున్న ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మంగళం సప్తగిరినగర్, రణధీర్‌పురం పంచాయతీల వైఎస్‌ఆర్ సీపీ ఇన్‌చార్జ్‌లు అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళం సప్తగిరినగర్ గ్రామ పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు గురువారం దుస్తులు, టపాసులతో పాటు సోపులు, నూనెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని అనేక మంది పేదలకు, కార్మికులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దస్తులు, టపాసులు అందజేశామన్నారు. సర్పంచ్ కేఎస్ నాగభూషణమ్మ, పంచాయతీ అధ్యక్షుడు మహ్మద్‌కాసీమ్, పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్, వార్డు మెంబర్లు మురుగేష్, మహేశ్వరరెడ్డి, మురళి, నాయకులు సురేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లెల నాగరాజు, దేవరాజులు, సోము పాల్గొన్నారు.

టీటీడీ ఈఓకు దీపావళి శుభాకాంక్షలు

తిరుమల: తిరుమల ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు గురువారం సాయంత్రం తిరుమల బంగళాలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్, మట్టి బొమ్మలను బహుమతిగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈవోతో మాట్లాడుతూ పాఠశాలను సింఘానియా గ్రూపు దత్తత తీసుకుని విద్యపరంగా, మౌలిక సౌకర్యాల పరంగా చక్కగా అభివృద్ధి చేసిందని కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు సురేంద్రబాబు, కో-ఆర్డినేటర్ శ్రీ శ్యాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.


బస్టాండ్‌లో వ్యక్తి మృతి

పాకాల : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికులను విచారించారు. ఇతను పట్టణంలోని కమ్మ వీధికి వెంకటరమణ(48)గా గుర్తించారు. వారి కథనం మేరకు..ఇతను చాలా కాలం కిందట చెన్నైకి చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు. భార్యతో గొడవ పడి పాకాలకు వచ్చి కూలి పనుల చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కు తరలించి, కేసు నమోదు చేశారు.

సంక్షేమ సారథి జగనన్న

భాకరాపేట: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధి జగనన్న అని భాకరాపేట సర్పంచ్ భూపాల్ అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎంపీడీవో దేవేంద్రబాబు, ఈవోపీఆర్‌డీ సోమశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామ్‌మోహన్, డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు



చంద్రగిరి: డివైడర్‌ను బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు తీవ్ర గాయాలపాలైన ఘటన మండల పరిధిలోని పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి ఐతేపల్లి సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మండల పరిధిలోని కాశిపెంట్ల సమీపంలోని హెరిటేజ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ముగ్గురు యువకులు గురువారం రాత్రి విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై చంద్రగిరి వైపు పయనమయ్యారు. ఐతేపల్లి వద్ద వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో వాహనంలోని ముగ్గురు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, 108 వాహనంలో తిరుపతి రుయాకు తరలించారు.

ప్రతిభ చాటిన ఎడిఫై విద్యార్థులు



బంగారు పతకం సాధించిన చరనిను అభినందిస్తున్న ఎడిఫై డైరెక్టర్ ప్రణీత్

తిరుచానూరు(చంద్రగిరి): సీబీఎస్ఈ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఎడిఫై విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు చత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో దేశ, విదేశాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో సౌత్‌జోన్‌లో 100 మీటర్ల రన్నింగ్ పోటీలలో చరణి అనే బాలికకు బంగారు పతకం, జాతీయ స్థాయి పోటీలలో అండర్-14లో 100 మీటర్ల రన్నింగ్ పోటీలలో చరణి, అదితి, తనిష్క, సతర్ష రెడ్డి కాంస్య పతకాన్ని సాధించారు. గురువారం ఎడిఫై చైర్మన్ సులోచన, డైరెక్టర్ ప్రణీత్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించినందుకు సంతోషంగా ఉందని, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన కోచ్ రమేష్ బాబును ప్రత్యేకంగా అభినందించారు. డీన్ జాహ్నవి, ప్రిన్సిపల్ దేవరాజులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, కాలువల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి



నిర్మాణాలను పరిశీలిస్తున్న ముద్రనారాయణ, కోటూరు ఆంజనేయులు

తిరుపతి మంగళం: కార్పొరేషన్ పరిధిలోని ఎస్టీవీనగర్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. తిరుపతి 13వ డివిజన్ ఇందిరానగర్‌లో నిర్మిస్తున్న సీసీరోడ్లు, మురుగు కాలువలను గురువారం ఆయన పరిశీలించారు. తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. సీసీరోడ్లు, మురుగు కాలువలు ఎన్నేళ్లు గడిచినా స్థిరంగా నిలిచిపోయేలా నిర్మాణం ఉండాలన్నారు. ఆయనతో పాటు కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు, కార్పొరేషన్ సిబ్బంది ఉన్నారు.

ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు



మాట్లాడుతున్న వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి

చంద్రగిరి: రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలను అందించిన ఏకైక వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని ఏ.రంగంపేట పంచాయతీలో డివిజన్ అధ్యక్షుడు భోస్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్‌ఆర్ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ఏకైక వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అన్నారు. నేడు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లి ఆయా పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు భోస్ చంద్రారెడ్డి తెలిపారు. నాలుగేళ్ల జగనన్న పాలనలో ప్రభుత్వం నుంచి రూ.26.5 కోట్లు, తుడా నుంచి మరో రూ.6 కోట్లతో ఏ.రంగంపేట పంచాయతీ అభివృద్ధి చెందిందని వివరించారు. అనంతరం పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల బోర్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. సర్పంచ్ ఎర్రయ్య, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, ఉప సర్పంచ్ మోనిష్ రెడ్డి, ఎంఈఓ లలిత కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్గో సేవలు విస్తృతం



విజేతలకు బహుమతులను అందించిన ఆర్టీసీ ఈడీ, డీపీటీవోలు

తిరుపతి అర్బన్: ఆర్టీసీ కార్గో సేవలను విస్తృతం చేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తిరుపతి బస్టాండ్‌లోని కార్గో సెంటర్‌లో మాసోత్సవాలు సందర్భంగా ఆర్టీసీ కార్గోలో పార్శిల్స్ బుకింగ్ చేసిన వారిలో లక్కీడిప్ ద్వారా ముగ్గురు విజేలను ఎంపిక చేశారు.ఆ మేరకు ఆయన సీఎంఆర్ షాపింగ్ మాల్ వారి ఆర్థిక సాయంతో బహుమతులను అందజేశారు. సుగుణ, కహరిన్, గురుప్రసాద్ బహుమతులను అందుకున్నారు. ఆర్టీసీ కార్గో ద్వారా తక్కువ ధరలకే పార్శిల్స్ పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు కార్గోలతో పోల్చుకుంటే సురక్షితంగా ఆర్టీసీ సేరుకులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు డోర్ డెలివరీ చేస్తున్న విషయాన్ని వెల్లడించారు. ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్ రెడ్డి, డెప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్రనాయుడు, తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.